# సత్యశోధన

## చెన్నమనేని ఆత్మకథ

# సత్యశోధన

చెన్నమనేని ఆత్మకథ

© చెన్నమనేని

*ప్రచురణ:* 9 అక్టోబరు 2010

*ప్రతులు:* 1000

*వెల:* **రూ. 200/-**

**చెన్నమనేని రాజేశ్వరరావు**
1141, ఎం.ఎల్.ఏ., కాలనీ, రోడ్ నెం.12
బంజారా హిల్స్, హైదరాబాద్-500 034
ఫోన్: 040-23397720

**విప్ల కంప్యూటర్ సర్వీసెస్**
(డిజైనర్స్ & మల్టీకలర్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్)
నల్లకుంట, హైదరాబాద్ – 500 044.
ఫోన్: 27676910, 27654003, 27677078

# చైతన్య స్రోతస్సు

భారత కమ్యూనిస్టు పార్టీ చరిత్రలో తెలంగాణా సాయుధ పోరాటానికి ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. 1946 నుంచి 1951 వరకు జరిగిన ఐదు సంవత్సరాల పోరాటకాలంలో ఎన్నో పరిణామాలు వచ్చాయి. భారతదేశం స్వాతంత్ర్యాన్ని సముపార్జించుకొని, రిపబ్లిక్‌గా ఏర్పడి, ప్రపంచంలో మరెన్నో దేశాలు స్వతంత్రం కావడానికి పథనిర్దేశం చేసింది. ఏడుతరాల అసఫ్ జాహీల ఆధిపత్యం నుంచి హైదరాబాద్ సంస్థానం విముక్తి చెంది భారతదేశంలో భాగమైంది. భారత కమ్యూనిస్టు పార్టీలోనేగాక, అంతర్జాతీయ స్థాయిలో కోమిన్‌టర్న్ వేదికగా తెలంగాణా సాయుధ పోరాటం పై చర్చలు జరిగాయి. వందల సంవత్సరాల అణచివేతనుంచి ప్రజలు సాయుధులై తిరగబడి సంచలనాన్ని సృష్టించడం సైద్ధాంతిక అధ్యయనాలకు, పరిశోధనలకు ఒక ముఖ్యాంశమైంది.

ఇరవయ్యో శతాబ్ది ప్రథమార్థం ప్రజా ఉద్యమాల నుంచి స్వార్థం తెలియని నాయకులు ఉద్భవించిన స్వర్ణయుగంగా చరిత్రలో నిలుస్తుంది. కమ్యూనిస్టు ఉద్యమం సైతం అలాంటి ఎందరో మహానాయకులను దేశానికి అందించింది. అందులో పలువురు తెలుగు వారున్నారు. పుచ్చలపల్లి సుందరయ్య, చండ్ర రాజేశ్వరరావు, మాకినేని బసవపున్నయ్య తరిమెల నాగిరెడ్డ మొదలైన వారు అవిభక్త మద్రాసు రాష్ట్రం నుంచి నాయకులుగా ఎదిగివస్తే పూర్వ హైదరాబాద్ సంస్థానం నుంచి బద్దం ఎల్లారెడ్డి, రావి నారాయణరెడ్డి మఖ్దూం మొహియుద్దీన్, దేవులపల్లి వెంకటేశ్వరరావు తదితరులు నాయకత్వశ్రేణులలోకి ప్రవేశించారు. అలాంటి నిస్వార్థ, నిష్కళంక రాజకీయ నాయకులలో ఒకరు శ్రీ చెన్నమనేని రాజేశ్వరరావు.

పుచ్చలపల్లి సుందరయ్య రచించిన "వీర తెలంగాణా విప్లవపోరాటం గుణపాఠాలు", వై.వి.కృష్ణారావు, తుమ్మల వెంకట్రామయ్య, ఏటుకూరి బలరామమూర్తి, పరకాల పట్టాభి రామారావు సంకలనం చేసిన "ఆంధ్రప్రదేశ్‌లో కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర", దేవులపల్లి వెంకటేశ్వరరావు వ్రాసిన "తెలంగాణా ప్రజల సాయుధ పోరాట చరిత్ర", మాకినేని బసవపున్నయ్య గ్రంథం "తెలంగాణా పోరాటం-వాస్తవాలు" రావి నారాయణరెడ్డి అధ్యయన పత్రం "తెలంగాణా నగ్నసత్యాలు" మొదలైన సాహిత్యం నాటి ఉద్యమం తీరుతెన్నులను గురించీ, నాయకులు నిర్వహించిన పాత్రను గురించి విలువైన సమాచారాన్ని అందిస్తున్నవి. రావి నారాయణ రెడ్డి స్వీయచరిత్ర "నా జీవన పథంలో..." అలనాటి ఉద్యమ పరిస్థితులను గురించి ఆయన అభిప్రాయాలనూ, అనుభవాలనూ తెలియజేస్తున్నది.

ఇప్పుడు మీ చేతుల్లో ఉన్న "సత్యశోధన" గ్రంథం శ్రీ చెన్నమనేని రాజేశ్వరరావు ఆత్మకథగా కడచిన శతాబ్ది రెండవ పాదం నుంచి తెలంగాణా రంగస్థలంగా సంభవించిన రాజకీయ పరిణామాలపై ఇంతవరకు వెలువడిన సాహిత్యాన్ని సుసంపన్నం చేస్తున్నది.

రాజేశ్వరరావుగారు ఈ పుస్తకానికి పెట్టిన "సత్యశోధన" పేరు మహాత్మాగాంధీ తన ఆత్మకథకు పెట్టుకున్న "My Experiments with Truth" పేరును జ్ఞాపకం చేస్తున్నది. గాంధీజీ తన పుస్తకంలో లక్షించినది విశుద్ధ సత్యం. అదే దైవమని ఆయన భావన, ఆయన విశ్వాసం. "సత్యవ్రతంలో ప్రయోగాలు" అని ఆయన తన పుస్తకానికి పేరు పెట్టినప్పటికీ అహింస, బ్రహ్మచర్యాది ఇతర ఆశయాలు, ఆదర్శాలతో తాను చేసిన ప్రయోగాలు సైతం గ్రంథంలో ఉన్నాయని ఆయనే వ్రాసుకున్నారు. రాజేశ్వరరావు గారి గ్రంథంలో ప్రయోగాలు లేవు, శోధన మాత్రమే ఉంది. ప్రజా జీవితంలో అల్లుకుపోయిన స్వీయ జీవిత సంఘటనలను గురించి వ్రాస్తూ, సమకాలీన రాజకీయ, ఆర్థిక, సాంఘిక పరిణామాలపై తనవైన అభిప్రాయాలను, విశ్లేషణలను కూర్పుచేసి ఈ గ్రంథంలో మనకు అందించారు. సత్యాన్ని చెప్పడంలోనూ పద్ధతులు ఉంటాయి. రాజేశ్వరరావు గారు "సత్యంబ్రూయాత్, ప్రియం బ్రూయాత్, నబ్రూయాత్ సత్యమ ప్రియం" అనే వైదిక ధర్మాన్ని పాటించారు. అప్రియమైన సంగతులేవి ఈ గ్రంథంలో కనిపించవు. మాకినేని బసవపున్నయ్య "తెలంగాణ పోరాటం-వాస్తవాలు" పుస్తకంలో వ్రాసిన కొన్ని వ్యాఖ్యలకు, విమర్శలకు రావినారాయణరెడ్డి "జీవనపథంలో..." వేదికగా సమాధానమిచ్చారు. అలాంటి ప్రయత్నమేదీ రాజేశ్వరరావు గారి పుస్తకంలో కనిపించదు. బహుశ అవసరం కలిగి ఉండకపోవచ్చు కూడా. సుదీర్ఘ సాంగత్యం తర్వాత కమ్యూనిస్టు పార్టీని ఎందుకు వదలవలసి వచ్చిందో చెప్పినప్పుడు సైతం ఎవరినీ ఒక్కమాట అనలేదు. "పార్టీ పూలతోటలో నా స్థానం చెదరని పరిమళం... పార్టీ గ్రంథాలయంలో నా స్థానం ఆదర్శపుస్తకం..." అన్నారాయన కవితాత్మకంగా.

ఎనభైయేడు వసంతాలు చూసిన రాజేశ్వరరావుగారి జీవితం మొదటి మూడు దశాబ్దాలు మోతుబరి రైతు కుటుంబంలో బాల్యం, విద్యార్థి ఉద్యమాలు, తెలంగాణ సాయుధపోరాటం, హైదరాబాద్ సంస్థాన విలీనం మొదలైన ఘట్టాలను దర్శించాయి. విద్యార్థిగా ఉన్న కాలంలో శ్రీమతి అరుణా అసఫలీ నుంచి ఆమె స్వదస్తూరితో వచ్చిన ఒక ఇంగ్లీషు ఉత్తరం ఆయన రాజకీయ జీవితానికి ప్రేరణ కలిగించినట్లు కనిపిస్తుంది. అరుణా అసఫలీ అప్పటికి కాంగ్రెస్ సోషలిస్టు పార్టీలో ఉన్నారు. "క్విట్ఇండియా" ఉద్యమ

కాలంలో ఆమె అజ్ఞాతవాసంలో ఉండి సాయుధ పోరాట భావజాలంవైపు ఆకర్షితురాలవుతున్నారు. సహజంగానే ఆమె లేఖ ఆవిధమైన భావాలనే అందిస్తుంది. ఉత్తరాన్ని బద్దం ఎల్లారెడ్డి గారికి చూపిస్తే ఆయన సంతోషించి రాజేశ్వరరావుగారిని రాజకీయాలలో క్రియాశీల పాత్ర నిర్వహించమని ప్రోత్సహించారు. నాటి నుంచి ఆంధ్రమహాసభతో, ఆర్యసమాజంతో, కమ్యూనిస్టు ఉద్యమ నాయకులతో ఆయనకు అనుబంధాలు పెరిగాయి. కమ్యూనిస్టు భావాలకు ఆకర్షితుడైనప్పటికీ , రాజేశ్వరరావుగారికి భగవద్గీతాది గ్రంథాల అధ్యయనంవల్లనేమీ, ఆర్య సమాజ సంపర్కంవల్లనేమీ, భారతీయ సంస్కృతీ సంప్రదాయాల పట్ల గౌరవాభిమానాలు ఏర్పడ్డాయి. అంబేద్కర్ భావాలను గ్రహించి, అభిమానించడం సైతం ఈ దశలోనే జరిగింది. ఈ విధమైన వైవిధ్యంతో కూడిన భావాల మధ్య ఆయన సంఘర్షణ చూడలేదు, సమన్వయమే గమనించారు. విద్యార్జన కూడా నిరాఘాటం గానే సాగింది. “లా” చదివేటప్పుడు మాత్రం ఆయన ఇతర వ్యాపకాల పట్ల మొగ్గుచూపిస్తుండడం వల్ల ప్రిన్సిపల్ “నీవు లీడరు కాదలచుకున్నావా, ప్లీడరవుతావా?” అని అడగవలసి వచ్చింది. అప్పుడు ఆయన “లా” పూర్తి చేసి వుంటే ప్లీడరు అయ్యేవారేమో. భూస్వామ్య వాతావరణంలో పెరిగినప్పటికీ కమ్యూనిస్టు కావడం, కమ్యూనిస్టు అయినప్పటికీ భారతీయ సంస్కృతిని అభిమానించడం, సత్యసాయిని దర్శించినా, వైష్ణవీ దేవి ఆలయానికి వెళ్లినా ఏ విధమైన మూఢవిశ్వాసాలకు తలొగ్గకపోవడం రాజేశ్వరరావు గారి మూర్తిమత్వ ప్రత్యేకతలు. సరోజిని నాయుడు, సర్ సి.వి.రామన్ వంటి ప్రముఖులను కలుసుకునే అవకాశాలు ఆయనకు అప్పుడే కలిగాయి. రాజకీయ జీవితంలో ఒక పార్శ్వమైన రైతుసేవకు సైతం ఆకాలంలోనే ఆరంభం జరిగింది.

రాజేశ్వరరావుగారి జీవితం నాల్గవ దశకం నుంచి దాదాపు అర్ధశతాబ్ది కాలం కమ్యూనిస్టు పార్టీ కార్యక్రమాలకూ, శాసనసభ్యత్వానికీ, రైతు ఉద్యమాలకూ, మరికొన్ని ప్రజాహిత వ్యాపకాలకూ అంకితమైంది. రైతు సంఘం అధ్యక్షుడుగా ఆయన అనేకమైన వ్యవసాయ సమస్యలను అధ్యయనం చేశారు. రైతు సమస్యలను గురించి అవగాహన కలిగించుకొని పరిష్కారాలకూ ప్రయత్నించారు.

కొత్త సహస్రాబ్ది ప్రారంభమయ్యే కాలానికి ఆయన కమ్యూనిస్టు పార్టీని వదలి తెలుగు దేశంలో చేరారు. స్వాతంత్ర్యోద్యమంలో పనిచేసి త్యాగాలు జేసిన సమరయోధులకు ఫించన్లు ఇప్పించడం, “సేవ్స్” (సెల్ఫ్ ఎంప్లాయిడ్ వెల్ఫేర్ సొసైటి) సంస్థ పరంగా విస్తృతంగా గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడం ఆయన ముఖ్య కార్యక్రమా

లైనాయి. తెలుగు దేశం పార్టీలోనూ క్రియాశీలక పాత్రను నిర్వహిస్తూనే ఉన్నారు. తెలుగుదేశం పార్టీలో ఉన్నప్పుడు సైతం ఆయన సోషలిస్టు భావాలలో మార్పేమి రాలేదు.

కమ్యూనిస్టు పార్టీని వదలడం పార్టీలోని విభేదాలవల్ల కాదని రాజేశ్వరరావుగారు చాలా స్పష్టంగా ఈ గ్రంథం ద్వారా ప్రకటించారు. ఆయన పార్టీ మారినందుకు ఆశ్చర్య పడిన చాలా మందికి ఈ ప్రకటన సంతృప్తి కలిగించి ఉంటుంది. “నేను పార్టీ సభ్యత్వం నుంచి ఉపసంహరించుకోవడానికి సిద్ధాంత విభేదాలు, రాజకీయ వ్యవహారాలు కానేకాదు” అని ఆయన స్పష్టం చేశారు.

కమ్యూనిస్టు పార్టీలో ఉన్నప్పుడు పార్టీ విధానాలతో విభేదించిన సందర్భాలు ఉన్నాయి. వాటిని ఆయన దాచుకోలేదు. పార్టీ వేదికలపై నుంచే ఆయన తన అభిప్రాయాలను ప్రకటించారు. అలాంటి ఏడు సందర్భాలను ఆయన ఈ గ్రంథంలో వివరించారు. 1942 “క్విట్ఇండియా” ఉద్యమాన్ని పార్టీ వ్యతిరేకించడం, 1948లో నెహ్రూ ప్రభుత్వాన్ని సాయుధ తిరుగుబాటు చేసి కూల్చివేయాలని తీర్మానించడం, హైద్రాబాద్ సంస్థానం విలీనం తర్వాత కూడా సాయుధ పోరాటాన్ని కొనసాగించాలని పార్టీ నిర్ణయించడం రాజేశ్వరరావుగారికి నచ్చని కొన్ని సందర్భాలు. తెలంగాణా పోరాటం నాలుగు వేలమంది ప్రాణాలను బలిగొంటే అందులో ఎక్కువ మంది సంస్థానం విలీనం తర్వాతనే మరణించడం పార్టీ తప్పు నిర్ణయం తీసుకోవడం వల్లనేనని ఆయన తన వాదానికి అనుకూలంగా ఒక దృష్టాంతాన్ని చూపించారు.

రాజేశ్వరరావుగారు మచ్చుకైన ఎక్కడా ఈ పుస్తకంలో ఆత్మస్తుతీ, పరనిందా చేయక పోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది. ఇది ఈ గ్రంథం ప్రత్యేకతగా కూడా పేర్కొనవలసి ఉంది. విమర్శించకపోగా, ఆక్షేపించకపోగా ఆయన ఇతర పార్టీలకు చెందిన వారిలో మంచిని చూడటానికి ప్రయత్నించారు. సంజీవరెడ్డిగారిని “సత్యపురుషుడు” అన్నారు. బ్రహ్మానందరెడ్డి గొప్ప రాజనీతిజ్ఞుడన్నారు. వి.బి.రాజు రెవిన్యూమంత్రిగా తాను సిరిసిల్ల నియోజకవర్గం శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు జరిగిన ఒక సంఘటనను ఉదహరించి పార్టీ రాజకీయాలకు అతీతంగా శ్రీ రాజు ఎలా శాసనసభ్యులను గౌరవించారో చెప్పారు. నాటి నుంచి సిరిసిల్ల పట్టణంలో (వివిధ పార్టీల) ప్రజాప్రతినిధుల మధ్య సయోధ్య, సహనం, సహకారం నెలకొన్నాయని, అదే సంస్కృతి నేటికీ కొనసాగుతున్నదనీ వ్రాశారు. అలాగే డాక్టర్ చెన్నారెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి ఒక సంఘటనను ఉదహరించి పార్టీ రాజకీయాలకు అతీతంగా ఎలా పనిచేయవచ్చునో తెలియజేశారు. “కిషన్‌జీ”గా

పత్రికలలో తరచూ పేరు కనబడే మావోయిస్టు నాయకుడు మల్లోజు కోటేశ్వరరావును పోలీసులు ఒకప్పుడు పట్టుకున్నారు. అతడిని "ఎన్‌కౌంటర్" చేస్తారని భయపడిన అతడి తండ్రి రాజేశ్వరరావుగారి సహాయం అర్థించారు. రాజేశ్వరరావుగారు చెన్నారెడ్డి గారితో మాట్లాడి అసెంబ్లీలో ప్రస్తావించారు. అప్పటికీ కిషన్‌జీకి ప్రాణాపాయం తప్పింది. కాంగ్రెస్ నాయకులనే కాదు, తెలుగుదేశం పార్టీని స్థాపించిన శ్రీ ఎన్.టి.రామారావు చేసిన మంచి పనులనూ, తరువాత తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన శ్రీ చంద్రబాబు నాయుడిగారి సామర్థ్యాన్నీ కూడా రాజేశ్వరరావుగారు ప్రశంసించారు. మంచిని చూడటమనే అయన విధానానికి ఇవి నిదర్శనాలు.

మంచి పనులను గుర్తించడం అంటే పార్టీలు చేసిన తప్పులను ఉపేక్షించడం కాదు. పార్టీలను రాజేశ్వరరావుగారు ఘాటుగా విమర్శించిన ఘట్టాలు ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీని ఆయన కుమ్ములాటల పార్టీ అన్నారు. భూమి పంపిణి చేశామనడం బూటక మన్నారు. "ఎన్‌కౌంటర్ల" పేరిట జరిగే హత్యాకాండను ఖండించారు. 1956 నుంచి తెలంగాణ ప్రాంతానికి జరిగిన అన్యాయాలను వెలికితీసి చెప్పడంలో ఆయన ఏ వేర్పాటువాద నాయకుడికి తీసిపోలేదు. ఉదాహరణకు ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత తెలంగాణాలో తరిభూముల విస్తీర్ణం తగ్గటం తలవంపులు తెచ్చిందన్నారు.

గ్రంథాన్ని ఆసక్తికరం చేయడానికి రాజేశ్వరరావుగారు ఎడనెడ రసవత్తర సంఘటనలతో రచనను అలంకరించారు. జిజ్ఞాస కలిగిన వారు తెలుసుకొని ఆనందించ టానికీ, విజ్ఞానవంతులు కావడానికీ ఉపయోగపడే సమాచారాన్ని అక్కడక్కడ పొందు పరిచారు. "జనవరి 26వ తేదీని రిపబ్లిక్‌డేగా ఎందుకు ఎంచుకున్నారు?", "ఎందుకు ఆగస్టు 15వ తేదీనే స్వాతంత్ర్యదినంగా నిర్ణయించారు?" లాంటి ప్రశ్నలకు ఇందులో జ్ఞానదాయకమైన సమాధానాలు లభిస్తాయి. విప్లవవీరుడు భగత్‌సింగ్ తనను ఉరి తీయడానికి ముందు జైలు నుంచి కాంగ్రెస్‌నాయకులకు ఒక ఉత్తరం వ్రాస్తూ "సంపూర్ణ స్వరాజ్యం ధనిక వర్గాల ప్రయోజనాలు కాపాడటానికేనా? రైతులూ, కూలీల సమస్యలను పట్టించుకొని పరిష్కరించడానికి కూడానా?" అని ప్రశ్నించారట. జవహర్‌లాల్ నెహ్రూ భద్రపరచుకొన్న ఈ లేఖ జనవరి 26వ తేదీన వ్రాసినది కనుక, ఆ రోజును రిపబ్లిక్ దినంగా ఎంపిక చేశారని మార్క్సిస్టు నాయకుడు హరికిషన్‌సింగ్ సూర్జీత్ ఒక వ్యాసంలో వెల్లడించారట.

పదవితో నిమిత్తం లేకుండా ప్రజాసేవ చేయవచ్చునని రాజేశ్వరరావు రచించిన "సత్యశోధన" నిరూపిస్తుంది. సిరిసిల్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి ఆయన రాజకీయ సంబంధాలు ఏవీ అడ్డురాలేదు. అయితే పదవులు వద్దని అనడం లేదు. "పదవి అనేది యుద్ధవీరుడి చేతిలో కరవాలం" అన్నారాయన.

ఏడు దశాబ్దాల క్రియాశీల జీవితం నుంచి రాజేశ్వరరావుగారు అందిస్తున్న సందేశం ఏమిటి? "మానవత్వమే గమ్యం" అన్నారాయన. "మానవత్వం వెల్లివిరిసే సమాజమే నా ధ్యేయం" అని నినదిస్తున్నారాయన. పాఠకుల హృదయాలలో చైతన్య కుసుమాలు పూయించాలన్నదే తన ఈ రచన పరమోద్దేశం అన్నారు రాజేశ్వరరావుగారు. నిజమే చెన్నమనేని వారు కూర్చిన ఈ గ్రంథంలోని స్వీయానుభవాలను పరిశీలిస్తే స్ఫురించేది ఇదే. "సత్యశోధన గ్రంథం" ఒక చైతన్య స్రోతస్సులా సాగిపోతుంది.

**– పొత్తూరి వెంకటేశ్వరరావు**

# ఆత్మీయ స్పందన

ఆత్మీయులు చెన్నమనేని రాజేశ్వరరావు గారు తమ స్వీయ చరిత్ర ముందుమాటలో అన్నట్లుగా ఆత్మకథ అంటే సొంత కథ మాత్రమే కాదు. తనవైన, తాను సాక్షిగా నిలిచిన వాస్తవాల్ని సజీవంగా ఆవిష్కరించడం కూడా. ఆయనే అన్నట్టుగా "ఇది వ్రాయడానికి సాహసాన్ని సిరాచుక్కలుగా మలచుకోవలసిందే". ఇందుకు ఈ గ్రంథమంతా తార్కాణమే. ఆయన కరీంనగరం జిల్లాలోని మా సిరిసిల్లా ప్రాంతీయుడే. రాజేశ్వరరావు గారు స్వయంగా అన్నట్టుగా తాము పుట్టింది సంపన్న కుటుంబంలో అయినా ఆయన అభ్యుదయ భావాల సంస్కారంతో పెరిగారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విద్యార్థిగా, విద్యార్థి నాయకుడుగా, కమ్యూనిస్టు పార్టీ వికాసానికి పట్టుదలతో పనిచేశారు. 1944లో ఆయన భగవద్గీతపై భౌతికవాద దృష్టితో చేసిన ప్రసంగానికి శ్రీమతి సరోజిని నాయుడు మురిసిపోయి వెన్నుతట్టారు. 1947 సెప్టెంబర్ 2వ తేది జెండా పండుగ రోజు హైదరాబాదు నడిబొడ్డులో త్రివర్ణ పతాకను ఎగుర వేసిన సాహసి రాజేశ్వరరావుగారు. ఈ విషయాన్ని ఆనాటి 'రయ్యత్' పత్రిక ప్రధానాంశంగా రాసింది. తరువాతి కాలంలో కమ్యూనిస్టు పార్టీకి వారు అందించిన సేవ ఎంతగా దాని అభివృద్ధికి తోడ్పడిందో ఈ గ్రంథంలో ప్రతి అధ్యాయం అద్దం పట్టి చూపుతుంది. వారు చేసిన రైతాంగ పోరాటం భూస్వాములకు హడలు పుట్టించింది. పేద రైతుల వెన్ను తట్టింది. శాసనసభా సభ్యులుగా వారి సేవలు సర్వాంగీణమైనవి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలోని లోపాలను నిర్భయంగా ప్రకటించారు. దేశంలో జరిగిన అనేక సమకాలీన రాజకీయ పరిణామాలను తార్కికంగా విశ్లేషించారు. "శాసనసభలో విలువల వలువల్ని వలవొద్దు! ప్రజాస్వామ్య పవిత్రతని అపవిత్రం చేయవద్దని" కవితాత్మక విమర్శ చేశారు. చైనా దురాక్రమణ వార్త వినగానే కరీంనగర్‌లో సభ ఏర్పాటు చేసి చైనా వైఖరిని ఖండించారు. తమ ఏడు దశాబ్దాల క్రియాశీల రాజకీయ జీవితం మానవతా గమ్యాన్ని దర్శించటమే అని ప్రకటించడంలో వారి సముదాత్త లక్ష్యం స్ఫురిస్తుంది. 1969లో ఉవ్వెత్తున ఎగసిన ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని తమ పార్టీ సిద్ధాంతాలకనుగుణంగానే వ్యతిరేకించానని వారు స్వయంగా చెప్పుకున్నారు. ఆరు పర్యాయాలు శాసనసభా సభ్యులుగా ఎన్నికై ప్రజాసేవలో నిమగ్న మనస్కులయ్యారు.

చెన్నమనేని వారు తమ కుటుంబానికి సంబంధించిన విషయాలను ఎంతో ఆత్మీయంగా చెప్పుకున్నారు. ఒకవైపు ప్రజాసేవను, మరోవైపు కుటుంబ జీవితాన్ని రెండు కళ్లుగా భావించారు. ఆయన కవితాత్మకంగా రాసిన ఈ వాక్యాలు వారి జీవితాశయాన్ని ప్రతిబింబిస్తాయి.

**“పార్టీ యజ్ఞంలో నేను సమిధను**
**పార్టీ చీకట్లో నేను ప్రమిదను**
**పార్టీ పోరాటంలో నేను సైనికుడిని**
**పార్టీ నిర్మాణంలో నేను కార్మికుడిని**
**పార్టీ పాత్యాంశంలో నేనొక ముఖ్యాంశాన్నవుతాను**
**అవును నా పాత్ర ఇంకా సశేషం!**
**నేనొక విశేషం”**

ఈ వాక్యాలలో ఆయన జీవనాడి స్పందిస్తుంది. ఆయన జీవనపురోగతి ప్రతి బింబిస్తుంది. రాజేశ్వరరావుగారి ఆత్మకథా రూపక సత్యశోధన అన్నితరాల వారికి కరదీపిక అవుతుందని నా విశ్వాసం. రాజేశ్వరరావుగారికి ఇవే నా సుహృదాభినందనలు.

**సి.నారాయణరెడ్డి**
ఎక్స్ ఎం.పి.
అధ్యక్షులు
ఆంధ్ర సారస్వత పరిషత్తు

# ఆత్మకథాత్మక సత్యాన్వేషణ

హైదరాబాదు సంస్థాన విమోచనోద్యమం ఒక ఉజ్వల ఇతిహాసం. అందులో క్రియాశీల నేతృత్వం వహించిన ఒక్కొక్క యోధుడి జీవితం ఒక్కో వీరగాథ, తరగని గని. త్రవ్వినకొద్దీ వెలువడుతున్న అపారమైన జ్ఞాపకాల జ్ఞాన సంపద.

ఇప్పటికే తెలంగాణా సాయుధ పోరాట వీరయోధులు రావి నారాయణ రెడ్డి, ఆరుట్ల రామచంద్రా రెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, పుచ్చలపల్లి సుందరయ్య, కె.ఎల్. మహేంద్ర, నల్లా నర్సింహులు, ధర్మబిక్షం మొదలైన వారి విలువైన గ్రంథాలు వెలువడినాయి. చారిత్రాత్మక తెలంగాణా సాయుధ పోరాటానికి సంబంధించిన విభిన్న పార్శ్వాలను ఆయా గ్రంథాలు పరిచయం చేశాయి. తమ తమ దృష్టి కోణాల నుండి ఈ నాయకులు ఉద్యమాన్ని వ్యాఖ్యానించారు, విశ్లేషించారు.

స్వాతంత్ర సమరయోధులు, సుదీర్ఘ రాజకీయ జీవితానుభవం గల పెద్దలు, మాన్యులు శ్రీ చెన్నమనేని రాజేశ్వరరావు గారు ఆత్మకథను 'సత్యశోధన'గా ప్రకటిస్తున్నారు. నిజంగానే ఈ గ్రంథమంతా ఒక సుదీర్ఘ సత్యశోధన. ఒక నిర్విరామ నిరంతర సత్యాన్వేషణ. ఈ గ్రంథం కేవలం ఒక వ్యక్తి స్వీయ చరిత్రకు పరిమితం కాలేదు. చరిత్రలో అంతర్వాహిణిగా ప్రవహించిన ఆత్మకథాత్మక జీవనస్రవంతి. నడుస్తున్న చరిత్రలో శ్రీ చెన్నమనేని ఒక ప్రముఖ పాత్రదారి. కొన్ని సన్నివేశాలలో సూత్రధారి. మరికొన్ని సందర్భాలకు ఒక క్రియాశీల సృజనాత్మక సాక్షి.

మానవజాతి చరిత్రలో 20వ శతాబ్దానికి అత్యంత ప్రాధాన్యత ఉన్నది. వ్యక్తుల స్వేచ్ఛకోసం పోరాడారు. జాతులు విముక్తి కోసం సంఘర్షించాయి. దేశాలు స్వాతంత్ర్యం కోసం ఉద్యమించాయి. 'మార్క్సిజం–లెనినిజం'గా పిలువబడుతున్న శాస్త్రీయ దార్శినికత ప్రపంచ వ్యాపిత పరిణామాలకు దిక్సూచిగా నిలిచింది. పోరాటయోధులకు కరదీపికై వెలుగుబాటలు చూపింది.

1923 ఆగస్టు 31న జన్మించిన శ్రీ చెన్నమనేని రాజేశ్వరరావు గారు 13 సంవత్సరాల ప్రాయంలోనే సిరిసిల్లలో జరిగిన 4వ ఆంధ్రమహాసభలలో స్వచ్ఛంద సేవకుడిగా పాల్గొన్నారు. ఈ మహాసభలు హైదరాబాదు సంస్థానంతో పాటు కరీంనగర్ జిల్లా రాజకీయ ఉద్యమాలను మలుపుతిప్పాయి. 7 దశాబ్దాలకు పైగా తిరిగిన ప్రతి మలుపులోనూ రాజేశ్వరరావుగారి ప్రమేయం, చురుకైన భాగస్వామ్యం ఉంది.

దేశభక్త కొండా వెంకటప్పయ్య గారి సమావేశం కోసం ఏర్పడిన 'స్కాలర్స్ డిబేటింగ్ సొసైటీ' అనే విద్యార్థి సంఘం కార్యదర్శిగా ప్రారంభమైన శ్రీ సిహెచ్. రాజకీయ జీవితంలో 1942 నాటి క్విట్ ఇండియా ఉద్యమ సందర్భంగా అందిన అరుణా ఆసఫలీ గారి ఉత్తరం విద్యార్థి ఉద్యమ నాయకుడిగా తొలి గుర్తింపు. 10వ తరగతి విద్యార్థిగా, విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా ప్రారంభమైన ఉద్యమ జైత్రయాత్ర అప్రతిహతంగా, అవిచ్ఛిన్నంగా కొనసాగడం ఒక స్ఫూర్తిదాయకమైన మహా ప్రస్థానం.

కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం, సరోజినీ నాయుడు ప్రశంస, న్యాయవాద విద్యను పూర్తి చేసిన తర్వాత ప్లీడరా? లీడరా? నిర్ణయించుకోవాల్సిన అనివార్యత, రాజకీయ జీవితానుభవాలు, క్రియాశీల ఉద్యమ భాగస్వామ్యం, అజ్ఞాతవాసం, జైలు జీవితం, శాసనసభ్యులుగా సామాజిక సేవాకార్యక్రమాలు... ఇదంతా ఒక వ్యక్తి జీవిత ప్రస్థానం. దీనికి పూర్వ రంగాన్ని ఏర్పరిచిన ప్రపంచవ్యాప్త సంచలనాలు, దేశ రాజకీయ పరిణామాలు, హైదరాబాదు సంస్థాన స్థితిగతుల సమాలోచనం ఈ సత్యశోధన.

నిజాం రాజరిక దుర్మార్గ దుష్ట వ్యవస్థ నుండి, భూస్వాముల దౌర్జన్యాల నుండి, అమానుషమైన వెట్టి చాకిరి నుండి హైదరాబాదు సంస్థానం విముక్తి పొందడానికి చారిత్రాత్మక మహా సంగ్రామమే జరిగింది. సత్యాగ్రహాల నుండి సాయుధ పోరాటం వరకు విస్తరించింది. మట్టి మనుషులు మహా వీరులయ్యారు. సామాన్య మానవులు మాన్యులైన మహానాయకులుగా రూపొందారు. భూమికోసం, భుక్తికోసం, విముక్తికోసం ఉద్యమించారు. అపారమైన త్యాగాలు చేశారు. ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారు. భారత జాతీయోద్యమంలోనే ఒక విలక్షణమైన ఉద్యమంగా విశిష్టమైన స్థానాన్ని సంపాదించుకున్నారు. నిర్బంధాలను మొక్కవోని ధైర్యంతో ఎదుర్కొన్నారు. నాయకులను కంటిరెప్పల్లా కాపాడుకున్నారు. చేతికి దొరికిన ఆయుధంతో శత్రువులను ఎదిరించారు. ధైర్యసాహసాలను ప్రదర్శించారు. నిజాం మిలటరీని, రజాకార్ మూకలను మట్టి కరిపించారు. భారతదేశానికి స్వాతంత్రం లభించిన తర్వాత 13 నెలలకు ఈ చీకటి సంస్థానానికి విమోచనాన్ని సాధించారు.

62 ఏళ్ళ తర్వాత సెప్టెంబరు 17 విమోచనమా? విలీనమా? విద్రోహమా? అన్న మీమాంసను కొందరు వ్యక్తులు, కొన్ని సంస్థలు, మరికొన్ని రాజకీయ పార్టీలు తమ తమ ప్రయోజనాల పరిమితులతో చర్చనీయాంశం చేస్తున్నారు. అనేక సందేహాలను, సంధిగ్ధతలను రేకెత్తిస్తున్నారు.

సరిగ్గా ఈ నేపథ్యంలోనే సంస్థాన విమోచనోద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొన్న యోధులు శ్రీ చెన్నమనేని రాజేశ్వరరావు తమ 87వ జన్మదినోత్సవ సందర్భంగా వెలువరిస్తున్న 'సత్యశోధన' గ్రంథం ఎంతో విలువైనది. ప్రామాణికమైనది. సందర్భోచితమైనది.

విమోచనోద్యమానికి అనుకూలంగా ఉన్న ఆనాటి భౌతిక పరిస్థితులు, పోరాటంలో పాల్గొనవలసిన అశేష ప్రజల సంసిద్ధతలను ఈ గ్రంథం సోపపత్తికంగా నిరూపిస్తున్నది. అలాగే 1948 సెప్టెంబరు 17 తర్వాత మారిన పరిస్థితులు, సాయుధ పోరాటం కొనసాగింపు తద్వారా సంభవించిన కష్టనష్టాలు, పోరాట విరమణకు దారితీసిన కారణాలను రాజేశ్వరరావు గారు సహేతుకంగా చర్చించారు. క్షేత్ర స్థాయిలో నాయకత్వం వహిస్తున్న రావి నారాయణ రెడ్డి, మఖ్దూం, ఆరుట్ల రామచంద్రారెడ్డి గార్ల అనుభవపూర్వక అవగాహనను విశ్లేషించారు.

సాయుధ పోరాట విరమణ (1951) మొదటి సార్వత్రిక ఎన్నికలు (1952) భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు, కమ్యూనిస్టు పార్టీలో విభేదాలు, భారత్‌పై చైనా దురాక్రమణ దాడి, భారత కమ్యూనిస్టు పార్టీలో చీలికలు, తదనంతర రాజకీయ, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక పరిణామాలన్నింటినీ తమ స్వీయ అనుభవాలతో, అంచనాలతో జోడించి రాజేశ్వరరావు గారు ఆబ్జెక్టివ్‌గా రికార్డు చేశారు. విభిన్న సందర్భాలలో పార్టీ లైన్‌తో విభేదించిన అంశాలను వివరించారు.

పార్లమెంటరీ ప్రజాస్వామ్యంపై విశ్వాసం గల రాజేశ్వరరావు గారు ఆరు పర్యాయాలు శాసనసభ్యులుగా గెలుపొందారు. కొన్ని పర్యాయాలు ఓటమిని చవి చూశారు. జయాపజయాలతో నిమిత్తం లేకుండా నిరంతరం రాజకీయ ఉద్యమాలతోనూ, ప్రజా పోరాటాలతోనూ పెనవేసుకుపోయిన ఆదర్శప్రాయమైన జీవితాన్ని కొనసాగిస్తున్నారు.

1942 నుండి 1952 వరకు ఒక దశాబ్దకాలం విద్యార్థి ఉద్యమం, హైదరాబాదు సంస్థాన విమోచనోద్యమం, రహస్య జీవితం, కారాగార వాసం.

1952 నుండి 1972 వరకు రెండు దశాబ్దాల కాలం కరీంనగర్ జిల్లా రైతు సంఘ నాయకత్వ బాధ్యతలు, రైతాంగ పోరాటాలు.

1973 నుండి 1998 వరకు పాతిక సంవత్సరాలు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘానికి నాయకత్వం.

1999 ఆగస్టు 9న 77 సంవత్సరాల వయసులో 55 సంవత్సరాల కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వానికి ఐచ్ఛికంగా రాజీనామా సమర్పించిన కారణాలు కేవలం వైయుక్తికమైనవే తప్ప రాజకీయమైనవి కావని ప్రకటించడం రాజేశ్వరరావు గారి నిజాయితీకి తార్కాణం. సుదీర్ఘమైన రాజకీయ జీవితంలో పార్టీ నిర్ణయాలతో విభేదించిన అంశాలను వివరిస్తూనే ఈ విభేదాలేవి పార్టీ నుండి తమ నిష్క్రమణకు కారణాలు కావని పేర్కొనడం గమనార్హం.

తెలుగుదేశం పార్టీలోకి చేరడం మొదలుకొని ఇప్పుడు నడుస్తున్న ప్రత్యేక తెలంగాణా ఉద్యమం దాకా; భారత సరళీకృత, ఆర్థిక విధానాలు మొదలుకొని ప్రపంచీకరణ పరిణామాల వరకు శ్రీ చెన్నమనేని విశ్లేషణ చారిత్రక యదార్థాలపై యథాతథ పరిణామాలపై ఆధారపడి  కొనసాగింది.

మాన్యులు శ్రీ చెన్నమనేని రాజేశ్వరరావు గారి అసాధారణమైన వ్యక్తిత్వం, ఎగుడు దిగుళ్ళను చవి చూసిన అపారమైన జీవితానుభవం, పాఠాలను, గుణపాఠాలను నేర్చుకున్న రాజకీయ ఉద్యమానుభవం, పార్టీల కతీతంగా నాయకులలోని సుగుణాలను గౌరవించే ఉత్తమ సంస్కారం.... భావితరాలకు అందించే దృష్టితో వీరిని స్వీయ చరిత్ర రాయమని కోరిన వారిలో నేనొకడ్ని. అలాగే నా శిష్యురాలు డా॥తంగెళ్ళ శ్రీదేవిరెడ్డి ఈ గ్రంథం శుద్ధ ప్రతిని సిద్ధం చేయడంతో రాజేశ్వరరావు గారికి సహకరించింది. హైదరాబాదు సంస్థాన విమోచనానంతరం పుట్టిన నాకు ఈ గ్రంథంపై నాలుగు మాటలు రాసే అవకాశం కల్పించిన శ్రీ రాజేశ్వరరావు గారి సహృదయతకు నమస్కారం. ఒక పోరాట యోధుడి జీవితం, వ్యక్తిత్వం, ఉద్యమం నేటి తరానికి స్ఫూర్తిదాయకం.

**ప్రొఫెసర్ ఎస్వీ సత్యనారాయణ**
అధ్యక్షవర్గ సభ్యుడు
అఖిల భారత అభ్యుదయ రచయితల సంఘం

# సత్యశోధన
## (చెన్నమనేని ఆత్మకథ)

## నా మాట

ఆత్మకథ అంటే సొంత కథ మాత్రమే కాదు. తనవైన, తాను సాక్షిగా నిలిచిన వాస్తవాల్ని సజీవంగా ఆవిష్కరించడం కూడా. ఇది వ్రాయడానికి సాహసాన్ని సిరా చుక్కలుగా మలచుకోవల్సిందే! నిజంగా ఇది ఒక తపన మాత్రమే కాదు, ఒక శోధన.... అంతకు మించి ఒక వేదన!

మిత్రులు, అభిమానులు, బంధువులంతా కొన్ని సంవత్సరాలుగా కోరుతున్న కోరికను సాకారం చేయడానికి సుదీర్ఘంగా ఆలోచించాను. ఇందుకు నా అర్హత గురించి పదేపదే ప్రశ్నించుకున్నాను. ఆ ప్రశ్న నుండే నా ప్రయత్నానికి అంకురార్పణ జరిగింది. అదే అంతరాత్మ ప్రబోధం! ఇక వెంటనే సానుకూల నిర్ణయానికి వచ్చాను.

19వ శతాబ్ది ఉత్తరార్థ భాగం నుండి స్వాతంత్రోద్యమ జ్వాలలు వేగంగా వ్యాపించాయి. 1857 నాటి ప్రథమ స్వాతంత్ర్య పోరాటం ఇందుకు నిదర్శనం. ఈ ఉద్యమాల నుండి సమరవీరులు ఉదయించారు. సమర్థులు ఉత్తేజితులయ్యారు. ఆ సాహసులు ప్రజలను సుసంఘటితం చేస్తూ ఉద్యమాల రూపకల్పన చేశారు. రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని, వారి తాబేదారులైన దేశీయ సంస్థానాదీశుల్ని గడగడలాడించారు. 20వ శతాబ్దం రెండవ దశకంలో గాంధీగారు రంగప్రవేశం చేసి, సహాయ నిరాకరణోద్యమానికి నాయకత్వం వహించారు. అపూర్వంగా జనసమీకరణ చేసి దేశ స్వాతంత్ర్య పోరాటానికి పటిష్టమైన పునాదుల్ని వేశారు. అప్పుడే ఆయన 'మహాత్ముడు'గా మహోన్నతుడై మన చరిత్ర పుటల్ని పునీతం చేశారు.

తర్వాత 1930 నాటి శాసనోల్లంఘన ఉద్యమం, 1942 నాటి క్విట్ ఇండియా పోరాటం, ఆ తర్వాత విజృంభించిన నావికుల తిరుగుబాటు, పోలీసుల సహాయ నిరాకరణ, విద్యార్థి పోరాటాలు, ఆజాద్ హింద్ సైనికులపై విచారణకు వ్యతిరేకంగా పెల్లుబికిన దేశవ్యాప్త నిరసనోద్యమాలు, మొదలగునవి మన ఆగస్టు 15, 1947 నాటి స్వతంత్ర సముపార్జనకి దారితీసిన మహోన్నత మహా పోరాట ఘట్టాలు!

మన స్వాతంత్ర్యం ఒక అపూర్వ సందర్భం! వేలాది దేశభక్తుల త్యాగఫలం! దేశమాత పాదాల చెంతనే ప్రాణాలొదిలిన ఎందరో అనన్య సామాన్యుల విజయాధ్యాయం! స్వతంత్రం తర్వాత 500 దేశీయ సంస్థానాలు స్వతంత్ర భారతంలో విలీనం కాగా, నిజాం నవాబు తానొక్కడే తన హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయకుండా స్వతంత్ర హైద్రాబాద్ దేశంగా ప్రకటించుకోవడం జరిగింది. ఈ స్వతంత్ర హైదరాబాద్ సంస్థాన విమోచన ఉద్యమం దేశ స్వతంత్రోద్యమాలలో చివరి ఘట్టం! ఇది దేశ స్వతంత్ర సమరంలో మూడవ తరానికి చెందిన స్వతంత్ర ఉద్యమం. ఈ ఉద్యమంలో తెలంగాణా రైతాంగపోరాటంలో పాల్గొన్న వేలాదిమంది సమరయోధుల సరసన విద్యార్థి ఉద్యమ నాయకుడిగా నేను సైతం రంగప్రవేశం చేశాను. ఇది నాకు గర్వకారణం! ఇంతేకాదు, విలీనోద్యమం విజయవంతమయ్యే వరకు భాగస్వామిని కావడం నా అదృష్టం! ఇదే స్ఫూర్తి, ఇదే సేవానిరతి, నా అణువణువున నిండి నన్ను ఎంతో ప్రభావతుడ్ని చేయడంలో... నా ఆరుపదులకు మించిన కాలం ప్రజాజీవితాన్ని స్వచ్ఛందంగా గడపగలిగాను. ఇది నా భాగ్యం! నా జన్మ సౌభాగ్యం!!

ఆరు పర్యాయాలు శాసనసభ్యుడిగా గెలుపొంది, పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని ప్రజాసేవలో ప్రబలసాధనంగా మలుచుకునే నిరంతర ప్రయత్నం నా అనుభవం! నా జీవితానుభవాల్ని అక్షరబద్ధం చేస్తూ ఆత్మకథ రూపంలో రాబోవు తరాలకి అందివ్వడం నా కర్తవ్యంగా నేను భావిస్తున్నాను. స్ఫూర్తిదాయకం, ఆదర్శం, వీటికి తోడు ఆసక్తికరం అయిన ఘట్టాలకి మాత్రమే పరిమితమై పాఠకుల హృదయాల్లో చైతన్య కుసుమాల్ని పూయించాలనే నా ఈ ప్రయత్నం ఆశించిన ప్రయోజనంతో పరిఢవిల్లుతుందని విశ్వసిస్తూ....

ఆత్మీయబంధువు

**చెన్నమనేని రాజేశ్వరరావు**

# విషయసూచిక


1. బాల్యం-ఉన్నతవిద్య (1923-1942)........................................ 1

2. కళాశాల విద్యార్థి దశ (1943-1948).................................... 14

*(ఎ) విద్యార్థిగా నేను .... నా వ్యక్తిత్వం :........................................ 15*

*(బి) నాకు తెల్సిన రెండవ ప్రపంచ యుద్ధం... పరిస్థితులు... ................. 26*

*(సి) నిషేధానంతర పరిస్థితులు ... పార్టీ స్థితిగతులు:.......................... 30*

*(డి) దేశ స్వాతంత్ర్యం... పార్టీలో కీలక పరిస్థితులు ............................ 33*

*(ఇ) హైదరాబాద్ సంస్థానంలో రాజకీయాలు... నా అనుభవాలు............. 37*

3. రహస్య జీవితం - జైలు జీవితం (1948-1952) ....................... 44

*(ఎ) రహస్య జీవిత కాలం..................................................... 44*

(i) కమ్యూనిస్టు పార్టీ సభలు - సభ్యుడిగా నా అనుభవాలు .............. 46

(ii) విలీనోద్యమ విజయం ........................................................ 50

(iii) విమోచనాంతర పరిస్థితులు ................................................ 51

*(బి) అరెస్టు - జైలు జీవితం ..................................................... 85*

4. నేను... నా రైతు పోరాటాలు (1953-1957).......................... 103

*(ఎ) రైతాంగ ఉద్యమాలు - నా అనుభవాలు - సేవలు... ................. 111*

5.1957-67 సాధారణ ఎన్నికలు... నా పాత్ర ............................ 131

*(ఎ) శాసనసభ్యుడిగా నా ఆగమనం .......................................... 133*

*(బి) రెండవ శాసనసభ శాసనసభ్యుడిగా నా వివిధ అనుభవాలు ........... 136*

*(సి) 1962 మూడవ సాధారణ ఎన్నికలు... వైఫల్యాలు..................... 149*

6. చైనా దురాక్రమణ...................................................... 159

*(ఎ) పార్టీలో చీలికలు - విభిన్న స్వరాలు..................................... 160*

*(బి) కరీంనగర్ జిల్లాలో చీలిక ప్రభావం........................................ 164*

7. 1967 సాధారణ ఎన్నికలు : ............................................ 166

*(ఎ) పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో... :.............................. 167*

*(బి) 1969 - ప్రత్యేక తెలంగాణా ఉద్యమం................................. 186*

*(సి) భూపోరాటం - నా జీవితానుభవం........................................ 189*

*(డి) కమ్యూనిస్టుల వాద వివాదాలు .......................................... 194*

*(ఇ) కాంగ్రెస్ పాలన - గిరిజన ఉద్యమాలు ................................. 196*

(i) వివాదాలు-విపరీతాలు : ................................................ 197

8. 70వ దశకం-నేను చూసిన చారిత్రాత్మక సంఘటనలు.................. 202

9. నేను–నా కుటుంబం.......................................................... 213
10. రాజకీయ సిరిసంపద సిరిసిల్ల (1978–1985)....................... 242
*(ఎ) చేనేత పరిశ్రమ ........................................................... 242*
*(బి) నా విదేశీ పర్యటనలు .................................................. 250*
*(సి) నా వ్యక్తిగత, సామాజిక, అనుభవాలు ................................ 255*
*(డి) అటెన్షన్ ప్లీజ్... ........................................................... 263*
*(ఇ) గిట్టుబాటు ధరలకై ఉద్యమం ........................................... 268*
*(ఎఫ్) ప్రయత్నాలు – ఫలితాలు................................................. 270*
*(జి) తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం... ప్రత్యామ్నాయ పరిస్థితులు........... 275*
11. రాజకీయ చిత్రపటం (1985–1994) ................................ 281
*(ఎ) కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు–నేను చూసిన లోటుపాట్లు.................... 281*
*(బి) శాసనసభ విలువల పరిరక్షణలో... ...................................... 291*
*(సి) రాజీవ్‌గాంధి హత్యోదంతం................................................. 298*
*(డి) తెలంగాణా అమరవీరుల స్మారకట్రస్టు.................................. 300*
12. రాజకీయ రంగులరాట్నం (1994–2004)............................ 313
*(ఎ) తెలుగుదేశం పార్టీలో సంక్షోభం.... ...................................... 314*
*(బి) ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు .................................. 316*
*(సి) నాయకుడికి నా నిర్వచనం ............................................. 331*
*(డి) SEWS ....................................................................... 332*
*(ఇ) జర్మనీ కోర్టులో మరుపురాని అనుభవం ................................ 335*
*(ఎఫ్) నేను... నా జీవిత మైలురాళ్ళు.... ...................................... 339*
*(జి) రేపటి శుభోదయం.......................................................... 340*
*(హెచ్) భారత కమ్యూనిస్టు పార్టీ నుండి నా నిష్క్రమణ... నిజానిజాలు .... 341*
(i) నా 'రాజీనామా' ప్రయోజనం.... .................................... 347
(ii) పరిస్థితుల తారుమారు ............................................... 350
(iii) తెలుగు దేశం పార్టీలో నేను ...................................... 351
(iv) తెలుగుదేశం పార్టీ ఓటమి – కారణాలు............................ 353
13. రాజకీయ చదరంగం (2004–2010)................................ 359
*(ఎ) కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ జయకేతనం ............................ 359*
(i) రాష్ట్ర ముఖ్యమంత్రిగా రాజశేఖర్ రెడ్డి ............................... 359
(ii) సిరిసిల్లకు మంచినీటి పథకం ........................................ 361
*(బి) జలయజ్ఞం... ఒక పరిశీలన ............................................. 363*
*(సి) "రాజీవ్ ఆరోగ్య శ్రీ" పథకం... ఒక పరిశీలన.......................... 371*

*(డి) ప్రజాస్వామ్య వ్యవస్థలో పడగనీడలు ........................................ 373*
*(ఇ) రాజకీయ అవినీతి ........................................................ 380*
(i) స్వలాభం కొరకై ........................................................ 380
(ii) ఉజ్వల భవిష్యత్తుకై... ................................................ 381
*(ఎఫ్) రాజకీయ... సామాజిక... ఆర్థిక... విశ్లేషణ .......................... 383*
(i) భూ సమస్య .............................................................. 383
(ii) గ్రామాభివృద్ధే దేశాభివృద్ధి ............................................ 387
*(జి) నా తాత్విక చింతన... ................................................. 393*
(i) విలువలు–మర్యాదలు ................................................... 399
*(హెచ్) 12వ శాసనసభా సమీక్ష ............................................ 402*
*(జి) నేను, నా 12 వ, శాసనసభా అనుభవాలు ............................ 406*
(i) శాసనసభ అంచనాల కమిటి రాష్ట్రాల పర్యటన ........................ 409
(ii) శాసనభా అంచనాల కమిటి జిల్లాల పర్యటన ........................ 417
(iii) రాష్ట్రపతి దర్శనం ..................................................... 421
(iv) నా జన్మదిన వేడుకలు ................................................ 422
(v) నా పడవ ప్రమాదం ..................................................... 424
(vi) నేను, నా పాత్ర ......................................................... 426
*(ఐ) సేవ్స్ స్వచ్ఛంద సంస్థ – రమేష్ పాత్ర ................................ 427*
*(జె) డా॥ చెన్నమనేని రమేష్ ప్రత్యక్ష రాజకీయ ప్రవేశం ..................... 433*
*(కె) రాజశేఖర్‌రెడ్డి గారి దుర్మరణం ....................................... 436*
14. వివిధ రంగాలు–తులనాత్మక పరిశీలన ....................................... 439
*(ఎ) విద్యారంగం ............................................................. 439*
*(బి) సంక్షేమ రంగం .......................................................... 440*
*(సి) ఆదాయం వ్యయం (బడ్జెట్) ............................................. 444*
(i) ఆర్థిక సమాచారం ....................................................... 451
*(డి) పోలీసు, న్యాయ వ్యవస్థలు – వాటి తీరు తెన్నులు ...................... 452*
15. పరిపాలనా సంస్కరణలు – సుపరిపాలన ...................................... 455
*(ఎ) సుపరిపాలనకు పది సూత్రాలు ........................................... 460*
16. అభ్యుదయ, రాజకీయార్థిక, తాత్వికత... ..................................... 463
*(ఎ) సామాజిక సంస్కరణలు ................................................... 473*
*(బి) అభ్యుదయ ఉద్యమాల విజయం .......................................... 495*
17. వామపక్ష తీవ్రవాదం ......................................................... 502
18. తెలంగాణా నగ్నసత్యాలు .................................................... 515
ముగింపు .......................................................................... 549

# మార్గదర్శకులు



**కీ॥శే॥ శ్రీ పోల్కంపల్లి వెంకట రామారావు గారు, అడ్వకేట్**

స్వాతంత్ర్య సమరయోధులు



**కీ॥శే॥ బద్దం ఎల్లారెడ్డి గారు**

స్వాతంత్ర్య సమరయోధులు

సుప్రసిద్ధ తెలంగాణా కమ్యూనిస్టు నాయకులు

# అంకితం



మాతాపితరులు
కీర్తిశేషులు చెన్నమనేని శ్రీనివాసరావు-చంద్రమ్మ గారలకు


GUJARAT
HARYANA
HIMACHAL



